# నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి.

## నిష్పక్షపాత విచారణకు ఆదేశించాలని రాష్ట్ర మహిళా కమిషన్ లో ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాలు

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

గత నెలలో మహిళపై అత్యాచారానికి పాల్పడ్డ బోయా అరవింద్, బోయ విజయ్ అనే నిందితులు సామూహిక అత్యాచారానికి పాల్పడి అత్యంత అమానవీయంగా గుర్తుతెలియని ఆయుధంతో శరీర భాగాలను కోయడంతో 20 కుట్లు దాకా పడి దాదాపు పది రోజులకు పైగా ఆసుపత్రిలో మహిళ చికిత్స పొందిన పరిస్థితి నెలకొని ఉన్నది. తరువాతి క్రమంలో బాధిత మహిళతో ప్రజాసంఘాల నాయకులు మాట్లాడి జరిగిన విషయాలను తెలుసుకున్న తర్వాత బాధిత మహిళ చెప్పిన విషయాలకు, ఫిర్యాదు నమోదు పత్రంలో చేర్చిన విషయాలకు చాలా తేడాలు ఉన్నాయి... దీనిపై అనుమానాలు ఉండటంతో నిందితులపై సామూహిక అత్యాచారం కేసు మాత్రమే నమోదు చేసి రాజకీయా ప్రలోభాలకు గురై విచారణ




నిష్పక్షపాతంగా జరగడంలేదనే విషయాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. రక్తపు గాయాలు అయిన విషయంపై విచారణ చేసి నిందితులపై హత్యాయత్నం కేసును కూడా నమోదు చేయాలని కమిషన్ కు వివరించడం జరిగింది. అలాగే ఈ ఘటనలో మరో వ్యక్తి కూడా ఉన్నట్లు తెలుస్తుంది ఆయనను ఎందుకు తప్పించారో కూడా విచారించాల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.

ముఖ్యంగా మహిళకు సొంతగృహం తో పాటు పింఛన్ మంజూరు చేసి బాధిత మహిళలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేయాలని, తన మైనర్ బాలుడికి నాణ్యమైన విద్య అందించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని వివరించడం జరిగింది.

దాదాపు మొత్తం కమిషన్ సభ్యులతో కూడుకున్న బృందంతో గంటన్నరకు పైగా ఈ విషయాలపై చర్చించడం జరిగింది. క్షుణ్ణంగా పరిశీలించిన కమిషన్ సభ్యులు మరియు కార్యదర్శి మహిళకు న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని అలాగే పై విషయాలపై అధికారుల వివరణ కోరుతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో
డి.చంద్రశేఖర్
కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు,
కే.పృథ్వీరాజ్
అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు
మద్దిలేటి
మానవ హక్కుల కార్యకర్త.
పులి కల్పన
దళిత బహుజన ఫ్రంట్ కార్యదర్శి.
పాల్గొన్నారు

# కుషాయిగూడ బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా పాండు ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక

## ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా పాండు ముదిరాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడి

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా కుషాయిగూడ సెప్టెంబర్ 08**

కుషాయిగూడ: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కుషాయిగూడ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా చక్రిపురానికి చెందిన గడ్డల పాండు ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కుషాయిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ అధ్యక్షతన సీనియర్ నాయకులు, డివిజన్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు గడ్డల పాండు ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ అప్పగించే కార్యక్రమాలను



విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

తనను ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షుడిగా నియమించినందుకు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్, చర్లపల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు, రైల్వే బోర్డు సభ్యులు డి. నాదం, లక్ష్మణ్ గౌడ్, ఓబీసీ మోర్చా ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు రేగొండ వెంకటేశ్వర్లు, కంటోన్మెంట్ కార్పొరేటర్ కాసుల సురేందర్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కొమ్ము నర్సింగరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఇస్లావత్



హరినాయక్‌లకు పాండు ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు ఎన్. జనార్ధన్, లక్ష్మీనారాయణ గౌడ్, సోమసాని అశోక్, ఉమ్మడి చర్లపల్లి డివిజన్ ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు పి. గణేష్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బుగ్గ జాంగిర్, ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు సి. దయానంద్, సీనియర్ నాయకులు సహదేవ్ గౌడ్, పిట్టల రాజు ముదిరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి కళావతి, మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి ఎస్. జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వెల్లువలా ఇందిరమ్మ ఇండ్లు..

## మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో నియోజకవర్గంలో 5500 ఇండ్లు మంజూరు..

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ధన్యవాదాలు..

వెయ్యి రోజుల ప్రజాపాలనలో భాగంగా మక్తల్ మున్సిపాలిటీలోని 14 వ వార్డులో మంగళవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కాంగ్రెస్ నాయకులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ..

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో.. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జోరుగా



సాగుతున్నాయని... మక్తల్ నియోజకవర్గం లో 275 కోట్ల రూపాయలతో 5500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరై వాటిలో ఎక్కువ శాతం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పూర్తి ఉచితంగా 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందిస్తున్నారని, ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు పూర్తయి మక్తల్ నియోజకవర్గం లో అనేక చోట్ల లబ్ధిదారులు గృహప్రవేశాలు సైతం పూర్తిచేసుకున్నారని, వారి అకౌంట్లలో 5 లక్షల రూపాయలు జమ చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారితో పాటు మంత్రి వాకిటి శ్రీహరి గారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ హామీ ఇచ్చిన నియోజకవర్గంలో ఒక్కటంటే ఒక్క డబుల్ బెడ్ రూమ్ కట్టలేకపోయారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు పట్టణ అధ్యక్షులు ఏ .రవికుమార్ మున్సిపల్ సభ్యులు సరిత గోవిందరావు, శ్రీ విద్యా నీల గౌడ్, మంజూరు ఇలాహి, శంకర్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు హుస్సాముద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమ్మద్ ఫయాజ్ , కల్లూరి గోవర్ధన్, వాకిటి మధు ఆంజనేయులు, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గం అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, ,ఫిరోజ్, నాదర్, నవీద్ తదితరులు నాయకులు పాల్గొన్నారు

# నోటీసులు ఇచ్చినా ఆగని అక్రమ నిర్మాణం!

## రాజ్ సుఖ్ నగర్‌లో అనుమతులకు మించి కట్టడాలు.. చర్యలు తీసుకోవాలని అధికారులకు స్థానికుల డిమాండ్

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ నాగారం సెప్టెంబర్ 08 :**



ఘట్‌కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ పరిధిలోని రాజ్ సుఖ్ నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అనుమతులకు మించి అదనపు అంతస్తులు, కట్టడాలు నిర్మాణం చేస్తున్నట్లు గుర్తించిన స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు సదరు బిల్డర్‌కు నోటీసులు జారీ చేసినప్పటికీ, పనులు ఏమాత్రం ఆగకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మునిసిపల్ అధికారుల నోటీసులను సదరు నిర్మాణదారుడు బొత్తిగా లెక్కచేయకుండా, నిర్మాణ పనులను వేగవంతం చేస్తుండడం వెనుక అధికారుల అలసత్వం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలను తూచ్‌గా విసిరేసి చేపడుతున్న ఈ అక్రమ కట్టడం వల్ల భవిష్యత్తులో పరిసర ప్రాంతాల వారికి, రహదారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నోటీసులకే పరిమితం కాకుండా, సంబంధిత టౌన్ ప్లానింగ్ మరియు మునిసిపల్ ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, సదరు అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని రాజ్ సుఖ్ నగర్ నివాసితులు ఘాటుగా డిమాండ్ చేస్తున్నారు.

# ఫిజియోథెరపీ డే సందర్భంగా మొక్కలు నాటిన బాల ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యానగర్ సాయిబాబా మందిరంలో ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు పాల్గొని మందిరం ప్రాంగణంలో తైవాన్ మామిడి మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా విశ్వామిత్ర చౌహాన్ మాట్లాడుతూ, సమాజానికి తమ సేవలందిస్తున్న ఫిజియోథెరపీ వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మనుషులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే వారి వృత్తి ఎంతో గొప్పదని కొనియాడారు.

అనంతరం ఫిజియోథెరపీ వైద్యులు మాట్లాడుతూ వరల్డ్ ఫిజియోథెరపీ డే ఈ ప్రత్యేక రోజునా చిన్న వయసులోనే 1559కి పైగా మొక్కలు నాటి ప్రకృతి ప్రేమికుడిగా గుర్తింపు పొందిన విశ్వామిత్ర చౌహన్ మమ్మల్ని ఆహ్వానించి మాతో మొక్కలు నాటడం ఆనందంగా ఉన్నదని పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న విశ్వామిత్ర చౌహాన్ ను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు భారతీయ జనతా పార్టీ భద్రాద్రి జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకన్న లంబాడి సంఘాల జేఏసీ చైర్మన్ వీరు నాయక్ ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ శ్రీవిద్య డాక్టర్ గాంధీ డాక్టర్ సంతోష్ పాల్గొన్నారు

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కాంగ్రెస్ ఆగ్రహం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలి: కాంగ్రెస్ నాయకులు



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ సెప్టెంబర్ 08**

కీసర మండల్ కాంగ్రెస్ కార్యవర్గం ఆధ్వర్యంలో నిరసన: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కీసర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సీనియర్ శాసనసభ్యుడిగా, మృదుస్వభావిగా, నీతి నిజాయితీలకు కట్టుబడి పనిచేస్తున్న వ్యక్తిగా పేర్కొన్నారు. అలాంటి పదవిలో ఉన్న స్పీకర్‌పై తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాత మధును వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో కీసర డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరం అమ్మ వంటిది....

## తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్..........



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం**

జక్లేర్ గ్రామం.అక్షరం అమ్మ వంటిదని అమ్మ ప్రపంచాన్ని పరిచయం చేస్తే అక్షరం సమాజాన్ని పరిచయం చేస్తుందని తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 8వ తేదీన ప్రతి సంవత్సరం అక్షరాస్యత దినోత్సవం జరుపుకుంటున్నామని,యునెస్కో 1966లో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ప్రవేశపెట్టిందని 1967 నుంచి సెప్టెంబర్ 8న అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.కారు చీకట్లను పారద్రోలి ప్రజలందరికీ వెలుగులు నింపేది చదువు మాత్రమే అని అందువల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆడ, మగ ధనిక,పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు చదువుకోవాలని కోరారు.చదువు వల్ల ఉద్యోగం మాత్రమే కాకుండా మంచి అలవాట్లు,మంచి ప్రవర్తన,దేశభక్తి,పెద్దలపై గౌరవం,శాస్త్రీయ ఆలోచనలు పెరుగుతాయని విద్య అనేది మనిషిని అంధకారం నుంచి తెలుగులోకి తీసుకెళ్లే దివ్య దీపమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్క పౌరుడు డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

# నేడు మక్తల్.కృష్ణ, మాగనూర్ మరియు ఉట్కూర్ మండలాల్లో పర్యటించనున్న డి కే అరుణమ్మ.

**మన మహతి న్యూస్ ప్రతినిధి.**



నేడు అనగా 9-9-2026 వ రోజు మధ్యాహ్నం 2 గంటలనుండి మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ, మాగనూర్ మరియు ఉట్కూర్ మండలాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి తెలియజేసారు.

1.మాగనూర్ మండలం నేరడిగొం గ్రామం 2.00
2. కృష్ణ మండలం కృష్ణ గ్రామం 3.30.
3. ఉట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామం 5.00గ్రాపీ

ఈ సందర్భముగా లక్ష్మికాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆయా మండలాలలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పదాది కారులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

